జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :166 పేజీలు 8 వెల : 5 మంగళవారం 07 ఏప్రిల్ 2026








2లో..

## నవంబర్ నాటికి మూలపేట
# పోర్టు పూర్తి

రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టాం

గత ప్రభుత్వంలో 20శాతం పనులు మాత్రమే చేశారు

ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయ్యాయి

పోర్టు పనులను పరిశీలించిన మంత్రులు జనార్ధన్, అచ్చన్న

ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు.




2లో..

## ఉమ్మడి పౌరస్మృతి,
# జమిలి ఎన్నికలు

అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ

కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు.




2లో..

## నీటిని దాచుకోవడం
# నేర్చుకోవాలి

గతంలో ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు చేపట్టాం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు మావిగన్ పేరుతో అమరావతిని అడ్డుకునే కుట్రలు అంటూ విమర్శలు

భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం

నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి

నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి



2లో..

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

ఆనాటి నేతలు...నేటి మోడీతో మరింత బలోపేతం

47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్

భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



2లో..

# ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం



2లో..

## పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

థార్ ఎడారిలో ముడిచమురు ఉత్పత్తి పెంపు



2లో..

## నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహా




- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

## ఆదిగాబాద్‌కు
# గోదావరి నీరు పారిస్తా

త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు.



2లో..



## జాబిల్లి చెంతకు
# ఆర్టెమిస్ 2..

అమెరికా అంతరిక్ష సంస్థ–నాసా చేపట్టిన ఆర్టెమిస్–2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం.ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్‌మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# నవంబర్ నాటికి మూలపేట పోర్టు పూర్తి



శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష మూలపేట పోర్టు అని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు అన్నారు. రూ.4,360 కోట్లతో పోర్టు నిర్మాణం చేపట్టామని.. 1,524 ఎకరాల్లో 4 బెర్తుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. మూలపేట పోర్టును ఈ నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. మూలపేట పోర్టును మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ మాట్లాడుతూ.. మూలపేట పోర్టును పరిశీలించామని.. ప్రాజెక్ట్ నిర్మాణంపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. గత ప్రభుత్వంలో 20 శాతం పనులు మాత్రమే చేశారని.. ప్రస్తుతం 70.54 శాతం పనులు పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 20 నెలల్లోనే 49.63 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. కరపత్రిక అడ్డం పెట్టుకుని విష ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీపై విరుచుకుపడ్డారు. పోర్టు కోసం కావల్సిన ఉప్పు భూముల విషయంలో వైసీపీ చిత్తశుద్ధితో పని చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఉప్పు భూముల కోసం కేంద్రంతో సంప్రదింపులు చేశామని.. 385 ఎకరాల ఉప్పు భూములను లీజ్‌పై కేంద్ర కేటాయించిందని వివరించారు. వైసీపీ నేతలు 20 నెలల తరువాత రాజకీయం చేస్తున్నారని.. ఈ 20 నెలలు నిద్ర పోయారా అంటూ మంత్రి ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర ప్రజలు అందుకే బుద్ధి చెప్పారన్నారు. రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర ప్రజలు నమ్మలేదని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడుదాం రండి అంటూ జగన్, వైసీపీ నేతలకు మంత్రి ఛాలెంజ్ విసిరారు. గతంలో అమరావతికి ఓకే అన్న జగన్.. మోసం చేసి తరువాత మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. జగన్ అభివృద్ధి చేసే నాయకుడు కాదని.. విధ్వంసం సృష్టించే నాయకుడంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే 11సీట్లకి పరిమిత మయ్యారన్నారు. దేశంలో ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్‌లలో బోగాపురం నంబర్ 2గా నిలవనుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మూలపేట పోర్టు పనులు 20 శాతం నుంచి 76 శాతం పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పోర్టులో షిప్ వచ్చి ల్యాండ్ అయ్యిందని.. బెర్తులు లేకుండా షిప్ రాదు కదా అని అన్నారు. పోర్టు కట్టిన తరువాత రోడ్డు, రైల్ రవాణా అవసరం ఉంటుందన్నారు. పోర్టు కోసం సాల్ట్ ల్యాండ్‌లు అవసరమని చెప్పుకొచ్చారు. 385 ఎకరాల సాల్ట్ భూములను కేంద్రం లీజ్‌కు ఇచ్చిందని.. దానిపై కూడా ఒకరు కోర్టుకు వెళ్లారన్నారు.

పోర్టును నవంబర్ నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఫారెస్ట్ ల్యాండ్, జెన్ కో పవర్ సమస్యలను వీలైనంత త్వరగా అధిగమిస్తామని చెప్పారు. అడ్డగోలుగా పూర్తి చేసినట్లు వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూలపేట వాసులు త్యాగధనులని కొనియాడారు. పోర్టు వల్ల ఎంఎ÷-లాయిమెంట్ రాదని.. పోర్టు పరిసరాల్లో పరిశ్రమలు రావాల్సి ఉందని చెప్పారు. 17 కంపెనీలు ల్యాండ్ కోసం దరఖాస్తు చేశాయని తెలిపారు. మూలపేట పోర్టును సందర్శించడానికి వైసీపీని ఆహ్వానిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి




అనంతపురం: బ్యాంక్‌లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి.. నిలబడిన నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూక్ష్మసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొప్పున మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు,
స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఆదిగాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా



ఆదిలాబాద్: గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు.

ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రైబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రైబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. ట్రైబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది. మరోవైపు ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి 19 అప్పీలేట్ ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు సుప్రీం కోర్టుకు ఎన్నికల సంఘం తెలియజేసింది

# ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని భావించారని, కానీ రద్దు చేసి చూపించామని అన్నారు. అలాగే, ఎన్డీయే కూటమి కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల కోసం, జాతి ప్రయోజనాల కోసం ఈ కూటమి పనిచేస్తోందన్నారు.

# పశ్చిమాసియా యుద్ధ సంక్షోభం

న్యూఢిల్లీ:అమెరికా-ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార్' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి రిగ్గి÷నైరీకి రవాణా చేస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్-నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా
చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

అమరావతి: బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా




హైదరాబాద్: ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మిలలెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిలలెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు.

# మార్కెట్లోకి 5 కేజీల గ్యాస్ సిలిండర్..!!

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి




గ్యాస్ సిలిండర్ అంటే ఇప్పటివరకు 14.2 కిలోల ఇంట్లో వాడే సిలిండర్, హోటల్స్, రెస్టారెంట్ల లాంటి వ్యాపారాలకు వాడే 19 కిలోల సిలిండర్ గురించి మనందరికీ తెలుసు...!! అయితే ఇప్పుడు 5 కిలోల సిలిండర్లు కూడా అందుబాటులోకి వచ్చేశాయి. ఈ మేరకు అన్ని గ్యాస్ కంపెనీలు 5 కేజీల సిలిండర్‌ను ప్రవేశపెట్టాయి. ఇటీవల గ్యాస్ సరఫరాలో అంతరాయం కలిగిన క్రమంలో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇండేన్, భారత్ గ్యాస్, హెచ్ పీ గ్యాస్ కంపెనీలన్నీ ఈ చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తెచ్చాయి. అద్దెఇళ్లల్లో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగులు, వలస కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుంది. దీని వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

అడ్రస్ అవసరం లేదు

ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే అడ్రస్ ప్రూఫ్ అవసరమయ్యేది. అలాగే అప్లికేషన్ ఫారంలు పూర్తి చేయాల్సి వచ్చేది. అయితే 5 కిలోల గ్యాస్ సిలిండర్ తీసుకోవాలంటే ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ సమర్పించాల్సిన అవసరమే లేదు. కేవలం ఏదైనా గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. మీ సమీపంలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అయినా అప్పటికప్పుడు దీనిని తీసుకుని వెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్‌కు ముందే బుక్ చేసుకుంటే ఇంటికి రావడానికి సమయం పడుతుంది. అదే ఈ చిన్న సిలిండర్‌ను మీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి లేదా సమీపంలోని దుకాణాల్లో సులువుగా రీఫిల్లింగ్ చేసుకోవచ్చు.

తక్కువ ధరకే..!!

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛోటు పేరుతో 5 కేజీల సిలిండర్ లాంచ్ చేసింది. పెట్రోల్ పంపుల్, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లు, ఇండేన్ పంపిణీదారుల వద్ద దీనిని కొనుగోలు చేయవచ్చు. ఏ నగరంలో అయినా దీనిని వినియోగించుకోవచ్చు. ఇక భారత్ గ్యాస్ మినీ సిలిండర్ అయితే మీ ఇంటి వద్దకే వచ్చేస్తుంది. 1800224344 నెంబర్‌కు కాల్ చేస్తే రెండు గంటల్లోనే మీ ఇంటికి డెలివరీ చేస్తారు . అయితే రూ.25 డెలివరీ ఛార్జీ కట్టాల్సి ఉంటుంది. ఇక హెచ్ పీ గ్యాస్ అప్పు పేరుతో 5 కేజీ ల సిలిండర్ ప్రవేశపెట్టింది. పెట్రోల్ బంక్‌లు, విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాల్లో దీనిని పొందవచ్చు.

# కనుల పండుగా శ్రీ ఆది చెన్నకేశవ స్వామి రథోత్సవం

**రథోత్సవంలో పాల్గొన్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేషరెడ్డి**

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లి గ్రామంలో శ్రీ ఆది చెన్నకేశవ స్వామి తిరుణాల ఉత్సవాలు భక్తి, శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు నిర్వహించిన రథోత్సవం విజయవంతంగా పూర్తై, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం వివిధ పోటీ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇంచార్జ్ రితిష్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ పంగ చెన్న కృష్ణ రెడ్డి బి కోడూరు సొసైటీ అధ్యక్షుడు గోడి భాస్కర్ రెడ్డి సనపరెడ్డి మనోహర్ రెడ్డి ఎల్ఎస్పీ చైర్మన్ రమణారెడ్డి ఏపీఆర్డీసీ డైరెక్టర్ రంతు పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ , బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజీవేముల రామచంద్ర రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి పోరుమామిళ్ల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముని రెడ్డి గ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగ్జీవన్ రామ్

**ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 118 జయంతి వేడుకలు నిర్వహించి,ఘనంగా నివాళులర్పించిన నాయకులు**

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



భారతదేశ గతిని మార్చిన మహోన్నత నాయకుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం.ఓబులేసు యాదవ్ కొనియాడారుబాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నేడు ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 1908లో బీహార్‌లో ఏప్రిల్ 5 జన్మించిన ఆయన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా రక్షణ, వ్యవసాయం, కార్మిక వంటి కీలక శాఖలను నిర్వహించి దేశాభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా 1971 భారత్–పాకిస్తాన్ యుద్ధం సమయంలో రక్షణ మంత్రిగా ఆయన ప్రదర్శించిన ధైర్యసాహసాలు, వ్యూహరచన చరిత్రలో నిలిచిపోతాయని తెలిపారు. గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అంటరానితనంపై పోరాడుతూనే దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారితో తలపడ్డారని కొనియాడారు. కుల వివక్ష లేని, సామాజిక న్యాయంతో కూడిన భారతావనిని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంశీ,సాయి, నగర అధ్యక్షులు బాలసుందరం, నాయకులు జస్వంత్,నీలకంత, వర కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు

# పోరుమామిళ్ల మండలం లో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు :

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల




భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలం అంబెడ్కర్ సర్కిల్ లో బీజేపీ జెండా ఎగురవేసి , భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పాలనా , దేశ ప్రజల కోసం చేస్తున్న అభిరుద్ది ,దేశం గర్వపడేలా అభిరుద్ది చేస్తున్నారని కొనియాడటం జరిగింది . బద్వేల్ తాలూకా లో పెద్ద ఎత్తున అభిరుద్ది , జాతీయ రహదారుల నిర్మాణం కోసం కేంద్రం సహాయ పడింది అని చెప్పడం జరిగింది . పార్టీ కార్యకర్తలు అందరు పార్టీ ఎదుగుదల కోసం శక్తిమేర పని చేయాలన్నారు . ఇందులో బీజేపీ సీనియర్ నాయకులూ పండరి , రమణాచారి , బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ , పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాసులు రెడ్డి , ఉండేలా శ్రీనివాసులు రెడ్డి , ఫణి రావు శర్మ , రవీంద్ర రెడ్డి ,కాశం గురయ్యా ,సాయి కుమార్ ,భరత్ , తమ్మిశెట్టి రమణ , బ్రహ్మయ్య , పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

కౌతాళం ఉదయం న్యూస్ :

:బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీ వి ఎన్ మాధవ్ ఆదేశాల మేరకు మన ఊరు మన జెండా అనే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్సవాన్ని బిజెపి కౌతళం మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించరు.ముఖ్య అతిథులుగా బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పాల్గొని భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఆదేశాలు మేరకు మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీ వీ ఎన్ మాధవ్ సూచన మేరకు రాష్ట్ర మొత్తం మన ఊరు మన జెండా అని కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామ నందు భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేసి ఆ గ్రామ పంచాయతీకి సంబంధించి కేంద్ర



ప్రభుత్వం ఎన్ని పథకాలను ప్రవేశపెట్టింది మరియు ఎన్ని నిధులను గ్రామ నికి కేటాయించిందని ఇప్పటివరకు ఆ గ్రామానికి సంబంధించి ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయని పూర్తి సమాచారని భారతీయ జనతా పార్టీ ఒక క్యూఆర్ కోడ్ తో బిజెపి జెండాకు జతపరచడం జరుగుతుందని పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎవరైనా సరే ఆ జెండా దగ్గరకు వచ్చి వారి యొక్క మొబైల్ నందు బిజెపి జెండాకు ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి సమాచారం వస్తుందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బీజేపీ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలు ఎవరు కూడా అధర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్ మరియు బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న ,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామంజి,బిజెపి యువమోర్చ మండల అధ్యక్షులు బద్రి,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాజశేఖర్,మరియు బిజెపి మండల నాయకులు రామచంద్ర ,శివరాం గౌడ్, లింగన్న,మైబు,బంటకుంట నింగప్ప,ఎల్లయ్య,హుసేని, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఆరోగ్యవంతమైన జీవని విధానంను పాటించడం ద్వారా దీర్ఘాయువును పొందవచ్చని

**జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు**

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా సోమవారం నుండి వారం రోజుల పాటు నిర్వహించనున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా, సోమవారం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే కార్యక్రమం నిర్వహించి ఈట్ రైట్ అనే నినాదంతో ఆరోగ్యవంతమైన ఆహారం తినడంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లను సందర్శించి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని రుచి చూశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. ప్రజాపాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా మార్చి మొదటివారం పరిశుభ్రత, పచ్చదనంపై కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 2 వ తేదీన గ్రామసభలు, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని, మార్చి 16న మండల సభ, తర్వాత నియోజకవర్గం స్థాయి సభ, జిల్లా స్థాయి సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఒక్కో వారం ఒక్కో థీమ్ తో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాన్లో భాగంగా

ఈ వారం ఆరోగ్యం అంశంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ డే నిర్వహించి అవగాహన కల్పించాలనీ లక్ష్యమని తెలిపారు.

ఆహారమే ఆరోగ్యం కాబట్టి అందరూ ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారతీయ వైద్య విధానంలో ఆయుర్వేదం ముఖ్య పాత్రను పోషించిందని ఇతర వైద్యవిధానంతో పాటు ఆయుర్వేద పద్ధతులను అలంబించాలని అన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం పై అందరికీ అవగాహ అవుసరం. వైద్యం కొరకు ఆయుష్ మెడిసిన్ ను కూడా ఉపయోగించాలని. మందులను కూడా ఇష్టం వచ్చినట్టు వాడరాదు. డాక్టర్లు చూసించినవే వాడాలని. వయస్సువారిగా ఆహారం మోతాదులో తినాలనీ. ప్రకృతికి దగ్గరగా మన ఆహార అలవాట్లు ఉండాలన్నారు. మన శరీరంలోనే వ్యాధులను ఎదుర్కొనే సహజత్వం ఉంటుందనీ, మన ప్రాంతంలో పండే సహజమైన తాజా పండ్లు, కూరగాయులు, ఆకుకూరలు తినాలని. మార్కెట్ నుండి తెచ్చిన పండ్లు, కూరగాయలను ఉప్పునీటితో కడుగాలని. జంక్ ఫుడ్స్ తినొద్దనీ సూచించారు. ఈ హెల్త్ విక్ లో అవగాహ పెంచుకొని, మితాహారం, పౌష్టికాహారం తీసుకోవాలనీ. యోగ, వ్యాయామం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఈ ఈట్ రైట్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, వైద్య సిబ్బందికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాజీ సలహాదారుడు రెడ్డి నాగార్జున రెడ్డి మున్నా పెల్లి వేడుకకు హాజరు

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల గ్రామంలోని షేక్ మొహమ్మద్ గౌస్ (మున్న) కుమారుడు షేక్ షాహిద్ కు. షేక్ దాదా పీర్ టీచర్. కుమార్తెను ఇచ్చి వివాహం . ఈరోజు చిత్త గార్డెన్స్ కళ్యాణ మండపం పోరుమామిళ్ల లో జరిగింది ఈ వివాహానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మరియు ఆయన వెంట వైసీపీ నాయకులు పాల్గొని పెల్లి కుమారుని ఆశీర్వదించడం జరిగింది.

# నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన బద్వేల్ ఇంచార్జి రితేష్ రెడ్డి ఎల్ ఎస్ పి చైర్మన్ వెంకటరమణారెడ్డి

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( బి కోడూరు )



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" అనే కార్యక్రమాన్ని ఏప్రిల్ 6 నుండి జులై 5, 2026 వరకు (90 రోజులపాటు) రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించింది. చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం నాలుగు దశల్లో అమలు చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు బద్వేల్ పెద్ద చెరువు వద్ద మధ్యాహ్నం 3:30 గంటలకు నిర్వహించబడే సమావేశానికి బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీ రితేష్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కావున కూటమి నాయకులు కార్యకర్తలు, ఆయకట్టు చైర్మెన్ లు వైస్ చైర్మన్లు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్ నాయకులు రైతులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

# క్రికెట్ ఐపీఎల్ బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్ నగదు స్వాధీనం

మైదుకూరు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా ఎస్ పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ శ్రీ జి రాజేంద్రప్రసాద్ గారి పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు చిరంజీవి, వెంకట రమణ లు మట్కా పై దాడులు నిర్వహించి 5 మంది మట్కా ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి నుండి రూ. 50,150- లు స్వాధీనం చేసుకోవడం అయినది. అలాగే క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న వ్యక్తి ని అరెస్టు చేసి రూ. 30,100/- స్వాధీనం చేసుకోవడం అయినది. ఐపీఎల్ సందర్భంగా పిల్లల పై తల్లిదండ్రుల నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యక్రమాల వైపు వారి దృష్టి మరల్చకుండా చూడాలని డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ సూచించడం జరిగినది .

# వేసవిలో జరభద్రం.. పెరుగుతున్న కోతులు, కుక్కల దాడులు!

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల





వేసవి తాపానికి విలవిలలాడుతున్న మూగజీవాలు.. పెరిగిన దూకుడు.. అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక! భానుడి భగభగలకు మనుషులే కాదు, మూగజీవాలు కూడా తల్లడిల్లిపోతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అటు కోతుల్లో, ఇటు వీధి కుక్కల్లో విపరీతమైన మార్పులకు కారణమవుతున్నాయి. మునుపటి కంటే ఇప్పుడు ఇవి మరింత దూకుడుగా వ్యవహరిస్తూ, ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు మరియు ఆరోగ్య నిపుణులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.


ముఖ్య కారణాలు ఇవే:అధిక ఉష్ణోగ్రతలు ఒ చికాకు: తీవ్రమైన ఎండల వల్ల జంతువులలో అసౌకర్యం పెరిగి, విపరీతమైన చికాకు కలుగుతుంది. ఈ సమయంలో వాటి దరిదాపుల్లోకి ఎవరు వచ్చినా తమపై దాడికి వస్తున్నారనే భావనతో అవి ఎదురుదాడి చేస్తున్నాయి.

?నిర్జలీకరణ (ఐవష్త్రఎంతీఫ్అశీఅ): బయట నీటి వనరులు ఎండిపోవడంతో జంతువులకు తగినంత నీరు అందడం లేదు. డీహైడ్రేషన్ వల్ల అవి మరింత ఉద్రేకంగా మారి, క్రూరంగా ప్రవర్తిస్తున్నాయి.

?మాతృత్వ రక్షణ: సాధారణంగా చాలా కుక్కలు వేసవి కాలంలోనే పిల్లలకు జన్మనిస్తాయి. ఈ సమయంలో తల్లి కుక్కలు తమ పిల్లలను కాపాడుకోవడానికి అత్యంత అప్రమత్తంగా ఉంటాయి. ఎవరైనా తెలియక వాటి దగ్గరకు వెళ్లినా, ప్రమాదంగా భావించి కరుస్తున్నాయి.

# అమరావతి కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయం కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



అమరావతి రాజధానికి చట్టబద్ధత లభించిన సందర్భంగా ఉమ్మడి కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్ వ ు ం చ ు ా ం ు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం అమరావతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కూటమి నేతలతో కలిసి తన కార్యాలయ ఆవరణలో రంగవల్లులు వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు "జై ఆంధ్రప్రదేశ్", "జై అమరావతి"లనినాదాలతో హోరెత్తించారు.

అమరావతి అభివృద్ధి ఎడతెరిపి లేకుండా కొనసాగాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో రాజధాని నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాజధాని కోసం రైతులు, ప్రజలు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవోలి రామచంద్రారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మండలంలోని మల్లెపల్లెలో జరుగుతున్న మహాత్మా గాంధీ మహాత్మా గాంధీ ఉపాధి పనులను సోమవారం బ్రహ్మంగారి మఠం మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అమలు గురించి అక్కడ జరుగుతున్న పనుల గురించి సక్రమంగా జరుగుతున్నాయా అని అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు మీరు పని చేసే పనులకు మీకు గిట్టుబాటు రేటు వస్తుందా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మీరు చేసిన పనులకు రావలసిన కూలీ డబ్బులు సకాలంలో వస్తున్నాయా, రావడం లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూలీలందరూ కూడా సంతృప్తి వ్యక్తం చేయడంతో ఎంపీడీవో రామచంద్ర రెడ్డి కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాగే రాబోయే రోజుల్లో కూడా ఎప్పుడైనా ఎక్కడైనా ఉపాధి కూలీలు కేవైనా ఇబ్బందులు అవాంతరాలు ఎదురైన పక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం టి. చౌదరివారిపల్లె సచివాలయాన్ని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి హాజరు పట్టిక తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# దాహార్తి తీరుస్తున్న దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం.

శుద్ధ జల చలువ చలివేంద్రానికి విశేష స్పందన

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




సిరివెళ్లమండల కేంద్రంలోని సిరివెళ్ల మెట్ట వద్దగల 40వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసినటువంటి దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి శుద్ధ జల చలువ చలివేంద్రం ఎంతోమంది ప్రజల దాహాన్ని తీరుస్తున్నదని ప్రజలు తెలియజేశారు. సుమారు 6 గ్రామాలకు వెళ్లే జంక్షన్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు, కార్మికులు ఉద్యోగులు ,వ్యాపారులు వర్గాల ప్రజల దాహార్తిని తీరుస్తున్నదని సిరివెళ్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోజుకు మూడు దఫాలుగా నీటిని నింపుతున్నామని వందలాదిమంది చలివేంద్రాన్ని ఉపయోగించుకుంటూ తమ దాహాన్ని తీర్చుకుంటున్న సందర్భంగా వేసవిలో ఆకలి కన్నా దాహం తీరడమే మిన్న అన్న సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రానికి విశేష స్పందన లభించడం హర్షించదగ్గ విషయమని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని నంద్యాల జిల్లా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వరరెడ్డి తెలియజేశారు.

# కలెక్టర్, ఎమ్మెల్యే ,కార్మికుని తొలగింపుపై వివరణ అడిగారు.

**కడప బ్యూరో (ప్రొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**



2026 ఏప్రిల్ 6వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు, పొద్దుటూరు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట గత 20 రోజులుగా అక్రమంగా విధుల నుండి తొలగించిన ఔట్సోర్సింగ్ కార్మికుడు వెంకటేశ్వర్లు తిరిగి విధుల్లేకి తీసుకోవాలని "రిలే నిరాహార దీక్షలు" , "నిరవధిక నిరాహార దీక్షలు" , జరుగుతున్న ఆందోళనకు, పోరాటానికి మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ వచ్చి మద్దతు తెలియజేసి మాట్లాడుతూ... అధికారుల ఆదేశాలతో కార్మికులు అడ్మినిస్ట్రేటివ్ రూల్ ప్రొసీడింగ్స్ ప్రకారం పనిచేస్తారని తెలిపారు. అధికారులు అనాలోచితంగా తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే వారి తప్పులకు వారే బాధ్యులు అవుతారని, వారిని వదిలిపెట్టి వారి మౌఖిక ఆదేశానుసారం పనిచేసిన కార్మికులపై చర్యలు తీసుకోవడం సబబు కాదని ఇలా ఉన్నతాధికారులు చేస్తే, కార్మికులు ప్రతి పనికి అధికారుల నుండి రాతపూర్వకంగా ఆదేశాలు ఇవ్వమని అడగవలసి వస్తుందని ఇది పరిపాలన సౌలభ్యానికి ఆటంకాలు కలిగిస్తుందని వారు హెచ్చరించారు. పొద్దుటూరు మున్సిపల్ అధికారి నాగేంద్ర మౌఖిక ఆదేశాలతోనే ఔట్సోర్సింగ్ కార్మికుడు వెంకటేశ్వర్లు పనిచేశారని, తప్పు చేసిన మున్సిపల్ అధికారి నాగేంద్రకు ఇప్పటికే జిల్లా ఉన్నతా అధికారులు పనిష్మెంట్ ఇచ్చారని, సరైన నిర్ణయం తీసుకున్నారని, మళ్లీ జిల్లా ఉన్నతాధికారులను, ప్రొద్దుటూరు స్థానిక అధికారులు తప్పుదోవ పట్టించి, ఔట్సోర్సింగ్ కార్మికున్ని విధుల్లోంచి తప్పించేలా తప్పు దోవ పట్టించారని, జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే వాస్తవాలు ఆలస్యంగా నైనా గ్రహించి ఎంక్వైరీ రిపోర్ట్ పంపించమని అడగడం కార్మికునికి న్యాయం జరగడానికి సానుకూలత ఏర్పడిందని వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రెండు రోజుల్లో ఎంక్వయిరీ రిపోర్ట్ పంపిస్తామని, కార్మికుని తిరిగి విధుల్లోకి తీసుకోవటానికి సానుకూలంగా ఉన్నామని, అధికారులు, కార్మికులు కలిసి సమన్వయంతో పనిచేయాలని చెప్పడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా, కడప జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో రాష్ట్ర లేబర్ కమిషన్ ఆదేశాల మేరకు కనీస వేతన చట్టం రు:18,500 అమలు జరుగుతూ ఉంటే, ఒక్క పొద్దుటూరు మున్సిపాలిటీలోనే 12000 మాత్రమే ఇస్తున్నారని, ఇది చట్ట విరుద్ధమని, కోర్టు తీర్పులకు భిన్నమైనదని, రాష్ట్ర లేబర్ కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించడమేనని వెంటనే చట్టాన్ని అమలు చేయాలని మున్సిపల్ అధికారులకు పాలకమండలిని ఆయన డిమాండ్ చేశారు. అన్ని మున్సిపాలిటీలలో కోవిడ్ అలవెన్సులు బకాయిలు ఇస్తుంటే పొద్దుటూరు మునిసిపాలిటీ అధికారులు కుంటి సాగులు చెప్పి ఇవ్వకపోవడం, ప్రాణాలు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన మున్సిపల్ వర్కర్స్ కోవిడ్ డ్యూటీల వేతనం ఇంతవరకు చెల్లించకపోవడం దుర్మార్గం అన్నారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు తప్పనిసరిగా ఇవ్వాలని రాకపూర్వకమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, ఒక్క పొద్దుటూరు మున్సిపాలిటీలోనే ప్రస్తుతం ఇవ్వకపోవడం క్షమించరానినేరమన్నారు. ఇలాంటి అనాలోచిత చర్యలు మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని వేగంగా క్షణింప చేస్తాయని దానికి మున్సిపల్ పాలకమండలి, ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని వారు ఆరోపించారు. పొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ... కలెక్టర్, ఎమ్మెల్యే కార్మికుని తొలగింపు పై వివరణ అడిగారని, రెండు రోజుల్లో ఎంక్వైరీ రిపోర్టు పూర్తి చేసి పంపిస్తామని, ఔట్సోర్సింగ్ కార్మికుని తిరిగి విధుల్లోకి తీసుకోవటానికి కృషి చేస్తామని తెలిపారు. అధికారులు, కార్మికులు కలిసి విధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# కూటమి నాయకులపై బీజేపీ మండల నాయకుల విమర్శలు: జెండా వివాదంపై ముదురుతున్న రాజకీయ సెగ

**నందవరం(ఉదయం న్యూస్ )**



మండలంలో టిడిపి ఆఫీస్ మండల కన్వీనర్ ఖాసిం వలి పత్రిక సమావేశంలో మాట్లాడుతూ భారత జనతా పార్టీ మండల నాయకులు చేస్తున్నటువంటి విమర్శలను ఈరోజు బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి బిజెపి జెండాను చూపిస్తూ జండా ఉండగా మరో జెండా కట్ట ఎందుకు అంటూ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు చెప్పినా వినకుండా మరో జెండా కట్టడం కోసం తెలుగుదేశం జెండా పక్కన బీజేపీ జెండా కట్ట పాతాలని బిజెపి నాయకులు అన్నారు. బిజెపి జండా కట్ట కట్టడం వల్ల కూటమి ప్రభుత్వంలో వివాదాలు ఎదుర్కొంటారు అని కొంతమంది నాయకులు చెప్తే నా వినకుండా బిజెపి నాయకులు ఆందోళానికి దిగారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పార్టీలకు అతీతంగా నేతలందరికీ ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. విభేదాలు వస్తాయంటూ చెప్పారన్నారు కానీ బిజెపి నాయకుడు వినకుండా బిజెపి జండా కట్ట కట్టడం వల్ల ఇతర పార్టీలు నాయకులు కూడా మరో జెండా పాతడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతి గ్రామంలో పార్టీకి సంబంధించినది ఒక జెండా ఉంటే చాలు అంటూకూటమి ప్రభుత్వ స్ఫూర్తిని దెబ్బతీసేలా బీజేపీ మండల స్థాయి నాయకులు వ్యవహరించడంపై స్థానిక నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పథకాలు మరియు అభివృద్ధి పనుల్లో కలిసి పనిచేయాల్సిన నాయకులు, ఇలా జెండాల విషయంలో గొడవలకు దిగి ప్రత్యర్థులపై విమర్శలు చేయడం వల్ల కూటమి ప్రతిష్ట దెబ్బతింటోందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# అవినీతికీ పాల్పడిన హౌసింగ్ అధికారులను విధుల నుండి తొలగించరా:-

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లి ప్రభాకర్‌లి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




గతంలో మైదుకూరు హౌసింగ్ కార్యాలయంలో ఎంఐసీలు మరియు వర్క్ ఇన్స్పెక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న అధికారులు అవినీతికి పాల్పడినట్లు రుజువైన విధుల నుండి తొలగించకపోవడం వెనుక అంతర్యం ఏమిటని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దల్లపల్లి ప్రభాకర్ ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ.........మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలంలో మండల హౌసింగ్ అధికారిగా పనిచేస్తున్న కే నాగజ్యోతి మరియు మైదుకూరు హౌసింగ్ అధికారిగా పనిచేస్తున్న ప్రమోద్ కుమార్ లతోపాటు వర్క్ ఇన్స్పెక్టర్లు రామచంద్రయ్య, సుహాసిని లు గతంలో మైదుకూరు హౌసింగ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో భారీస్థాయిలో అవినీతికి పాల్పడి స్టీలు, సిమెంటు బ్లాక్ మార్కెట్లో అమ్ముకున్నారని వివిధ పత్రికల్లో రావడం ద్వారా విజిలెన్స్ డి ఈ చంద్రశేఖర రాజు గతేడాది మార్చి 11న మైదుకూరు రూరల్ మరియు అర్బన్ హౌసింగ్ గోడౌన్లలో తనిఖీలు జరిపి గోడౌన్లలో ఉన్న స్టాకు ఆన్లైన్లో ఉన్న స్టాకు తేడాలు ఉన్నాయని మార్చి 17న విజిలెన్స్ సి ఈ చీఫ్ విజిలెన్స్ అధికారి విజయవాడకు నివేదిక లు అందజేయగా భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారని ధ్రువీకరించి హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శివప్రసాద్ గారు ఆగస్టు 2025లో కడప జిల్లా కలెక్టర్ గారికి పైన పేర్కొన్న అధికారులు భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారు వీరు కాజేసిన ప్రజాధనాన్ని తిరిగి కట్టించుకొని వీరిని విధుల నుండి తొలగించమని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ జిల్లా అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పైగా అవినీతికి పాల్పడిన అధికారులు ఎక్కడికక్కడ విధుల్లో కొనసాగేలా మౌనం వహించడం పట్ల జిల్లా అధికారులకు ఎంత భారీ మొత్తంలో ముడుపులు అందాయో అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇంత భారీ మొత్తంలో అవినీతికి పాల్పడ్డారని రుజువైనా కూడా జిల్లా అధికారులు వీరిని విధుల నుండి తొలగించకపోవడం వెనక అంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. అయితే అవినీతికి పాల్పడిన వీరిని విధుల నుంచి తొలగించకపోవడంతో పైన పేర్కొన్న అవినీతి అధికారులు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న చోట కూడా భారీ స్థాయిలో అవినీతి చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఈ ఆరోపణలపై జిల్లా అధికారులు స్పందించడం లేదు. గతంలో వీరు చేసిన అవినీతిపై చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించి ఉంటే ఈ పరిణామాలు జరగకపోవచ్చు అని వారు తెలిపారు. పైగా మఠం మండలం ఏఈగా పనిచేస్తున్న నాగజ్యోతి కి మరల ఖాజీపేట మండలం ఇన్చార్జి ఏఈగా బాధ్యతలు ఇవ్వడంతో వారి అవినీతికి హద్దే లేకుండా పోతుందని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికైనా పై అవినీతికి పాల్పడిన అధికారులపై తక్షణమే విడుదల నుండి తొలగించి వారు కాజేసిన ప్రజాధనాన్ని తిరిగి కట్టించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు

# కనుల పండుగా శ్రీ ఆది చెన్నకేశవ స్వామి రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేషరెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీ చెన్నంపల్లి గ్రామంలో శ్రీ ఆది చెన్నకేశవ స్వామి తిరుణాల ఉత్సవాలు భక్తి, శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు నిర్వహించిన రథోత్సవం విజయవంతంగా పూర్తై, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం వివిధ పోటీ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ గారు, ఇంచార్జ్ రితిష్ రెడ్డి గారు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న గారు ఆలయ కమిటీ సభ్యులు, చైర్మన్ పంగ చెన్న కృష్ణ రెడ్డి గారు, బి కోడూరు సొసైటీ అధ్యక్షుడు గోడి భాస్కర్ రెడ్డి గారు, సనపరెడ్డి మనోహర్ రెడ్డి గారు, ఎల్ఎస్పీ చైర్మన్ రమణారెడ్డి గారు, ఏపీఆర్డీసీ డైరెక్టర్ రంతు గారు, పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ గారు, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజీవేముల రామచంద్ర రెడ్డి గారు, బద్వేల్ మున్సిపాలిటీ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి గారు, పోరుమామిళ్ల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి గారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముని రెడ్డి గారు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉప్పగుంట పల్లెలో వెలుగు చూసిన చారిత్రక సంపద ....17వ శతాబ్దం నాటి చాముండి విగ్రహం వెలుగులోకి...

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**

మైదుకూరు మండలం ఉప్పగుంటపల్లె లో దశరథ రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి పొలాల్లో నాగులపుట్ట వద్ద పెద్దిరెడ్డి శివశంకర్ రెడ్డి నీటితో శుభ్రం చేస్తుండగా 17వ శతాబ్దం నాటి చాముండి విగ్రహం బయలు పడి,వెలుగులోకి వచ్చినట్టు రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ మీడియాకు తెలిపారు. చండ, ముండ అనే ఇద్దరు రాక్షసులను తన ఖడ్గంతో సంహరించడంతో ఆమెకు చాముండి (చాముండేశ్వరి) అను పేరు వచ్చిందని చెప్పారు. ఈమె పార్వతీదేవి ఉగ్ర అవతారమని, సప్తమాతృకలలో ఒకరిని, ప్రత్యేకమని తెలిపారు.

శిల్ప వర్ణన.....ఈ విగ్రహంలో చాముండేశ్వరి దేవి సుఖాసనములో (ఒక కాలు ఆసనముపై పరుండబెట్టి మరియొక కాలు సుఖంగా క్రిందికి విడవడం) కూర్చొని ఉందని చెప్పారు. కుడికాలు క్రింద ఒక తల, ఎడమ కాలు కింద రెండు తలలు (ముండా అనే రాక్షసుని) ఉన్నాయన్నారు. తలపై కిరీటం, కళ్ళు పెద్దవిగా, ముక్కునొక్కుపోయినట్లుగా, చెవులకు పెద్దపెద్ద లోలాకులు ధరించి ఉందని వివరించారు. మెడలో కంటె,శేరు ధరించినట్లు, స్థనాలను ప్రస్ఫుటంగా శిల్పీకరించారు. ఉదరం బక్క చిక్కినట్లుగా, (సింహ మధ్యమం) సన్నని నడుంఅద్భుతంగా చెక్కారన్నారు. ఉదరం నుంచి పిక్కల వరకు అర్ధచంద్రాకృతిలో ఉన్న వస్త్రాలను ధరించినట్లుందని తెలిపారు. కుడివైపు పై చేతిలో ఢమరుకం కింది చేతిలో ఖడ్గం,



ఎడమ వైపు కింది చేతితో రాక్షసుని తల కేశాలను పట్టుకున్నట్లుగా, పై చేయి లో త్రిశూలం పట్టుకున్నట్లుగా చూపరులను ఆకర్షించే విధంగా చిత్రీకరించారన్నారు. చేతులలో కేయురాలు, ముంజేతి వలయాలు ఉన్నాయని చెప్పారు. స్థానిక ఆచారాలు.... నెల్లూరు జిల్లాలోని పెంచలకోన లక్ష్మీనరసింహస్వామితిరుణాల మరుసటి దినం పౌర్ణమి రోజున ఉప్పగుంటపల్లె మొలకల (కుంపటిలో సొద్దులు ,జొన్నలు, ఉలవల విత్తనాలు మొలకెత్తడం) పండుగ జరపడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

ఇక్కడ చాముండి దేవత ఉందని మాకు తెలియదని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

స్థానిక కథ ..... పెద్దిరెడ్డి అబ్బిరెడ్డి ఇంట్లో తిరుమల రామయ్య యాదవ్ పాలేరుగా పనిచేసే వారన్నారు. ఇతనికి ఒక రోజు పెంచలకోనల లక్ష్మీనరసింహస్వామి ఒళ్ళులోకి రావటంతో అబ్బిరెడ్డి ఇంట్లో దేవుని మూల లో ఇసుకను ఏర్పాటు చేశాక ఆ ఇసుకలో స్వామి పాదాలు పడ్డాయని గ్రామస్తులు కథలుగా చెబుతున్నారని రచయిత వివరించారు. ఆ పాదాల కొలతలను తీసుకొని తయారుచేసిన పాదుకలు ఇప్పటికీ ఉండడం గమనార్హమని వివరించారు. వీటిని ఇప్పటికీ ఉప్పగుంటపల్లె మొలకల తిరుణాలకు తీసుకురావడం ఆనవాయితీగా వస్తుందని వెల్లడించారు.

# ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాలయం వేద పాఠశాలలో...హైడ్రామా..

**కడప బ్యూరో (ప్రొద్దుటూరు) ఉదయం ప్రజలు**

కడప జిల్లా పొద్దుటూరు లోని అగస్త్యేశ్వర స్వామి ఆలయ వేద పాఠశాల వేదికగా తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది.. అక్కడికి విచారణ నిమిత్తముట్టిన అధికారులకు ఆలయ కమిటీకి తీవ్రవాదులవాదం జరిగినది.అధికారులను నిలదీసిన చైర్మన్.. అవినీతిపై విచారణకు వచ్చిన అధికారులను ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి మరియు కమిటీ సభ్యులు ప్రశ్నించారు..సస్పెన్షన్ వేటు ఎక్కడ అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకుండా విచారణలు ఏంటని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు..తప్పు చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని అధికారులతో చైర్మన్, సభ్యులు వాగ్వాదం చేశారు..పోలీసు బందోబస్తు మధ్య అవినీతి విచారణ కొనసాగుతోంది..విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారంటూ పాలకమండలి సభ్యుల ఆందోళన వ్యక్తం చేశారు..చైర్మన్ వర్గీయుల నిలదీతతో వేద పాఠశాల వద్ద నెలకొన్న అశాంతి నెలకొంది..

# దరిశా గంగిశెట్టిని పరామర్శించి... వారి నూతన గృహాన్ని పరిశీలించిన రెడ్యశీ.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



ఖాజీపేటకు చెందిన, ఖాజీపేట వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం మాజీ చైర్మెన్ దరిశా గంగిశెట్టి కంటికి వ్యాధి సోకడం తో వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కవులాపురం నియోజకవర్గం పరిశీలకుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి సోమవారం వారి స్వగృహంలో పరామర్శించి, ఆరోగ్యసమస్యపై అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలు కోవాలని ఆకాంక్షించారు.అలాగే.... దరిశా గంగిశెట్టి ఇటీవల నూతన గృహప్రవేశానికి రావాలని రెడ్యశీ ను ఆహ్వానించారు. కానీ ఆ రోజు సమయాభావం తో రెడ్యశీ రాలేకపోయారు. ఈరోజు నూతనగృహన్ని రెడ్యశీ పరిశీలించి... మీరు అత్యున్నత స్థాయికి చేరాలని కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్యశీ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నందవరం( ఉదయం న్యూస్)**

మండలం పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఖాసిం వలి నాయకులు మరియు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.యువ నాయకత్వంతో ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో , కైరవాడి వీరేష్,చంద్రశేఖర్ రెడ్డి, భీమ శేఖర్,షబ్బీర్, లచ్చప్ప,క్లస్టర్, యూనిట్,బూత్ నాయకులు, వార్డ్ ఇన్‌చార్జీలు,స్థానిక నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బ్రహ్మం సాగర్ రహదారిలో భారతీయ జనతా పతాకావిష్కరణ ను మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ అది పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. అందరినీ కలుపుకొని బిజెపి అని అన్నారు బిజెపి కార్యకర్తల పార్టీ అని కార్యకర్తల త్యాగాల వాళ్ళని పార్టీ ఈరోజు ఈ స్థాయికి వచ్చిందన్నారు కార్యక్రమంలో పోలు అంకిరెడ్డి సుధాకర్ రమణ బ్రహ్మయ్య పూజారి నరసింహలు తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్



# వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు... మద్దికేర ఎస్ఐ హరిత

**మద్దికేర:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు వేగవంతంగా పోలీస్ సేవలు అందుబాటులో ఉన్నాయని మద్దికేర ఎస్సై హరిత తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాహనాలకు సంబంధించిన రవాణా ఇతర సేవలైనటువంటి ఈ--చలాన్, లైసెన్స్ వంటి సేవలు ఇందులో అందుబాటులో ఉన్నాయని ఎస్సై తెలియజేశారు.సులభమైన చెల్లింపు విధానాన్ని కూడా ప్రభుత్వం ఈ యాప్ నందు పొందపరిచిందని,పెండింగ్ లో గల ఈ చలాన్లను ఇక్కడే చెల్లించవచ్చని ఎస్.ఐ తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరు ప్రభుత్వ వాట్సప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ను సేవ్ చేసుకోవాలని ఎస్సై తెలియజేశారు.ఈ వాట్స్అప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని శాఖల సేవలు అందుబాటులో ఉన్నాయని,దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మద్దికేర ఎస్సై హరిత తెలియజేశారు.ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని,ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మద్దికేర ఎస్సై హరిత హెచ్చరించారు.

# భూ రీ-సర్వే సమస్యలను వెంటనే పరిష్కరించాలి :-

**ఏపీ రైతు సంఘం డిమాండ్..**

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 6**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు వై. శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐకేఎస్ జిల్లా సమితి పిలుపు మేరకు దేవనకొండ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రీ-సర్వే ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సాగులో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి అనుగుణంగా సరిహద్దులు నిర్ణయించాలని, ఎక్కడా భూమి తగ్గకుండా చూడాలని కోరారు. రీ-సర్వే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించి రైతులకు నమ్మకం కలిగించాలన్నారు. సాగులో ఉన్న భూమి విస్తీర్ణం పెరగకుండా, తగ్గకుండా శాస్త్రీయంగా కొలతలు వేయాలన్నారు. రైతు కోరిన వెంటనే పొలం సరిహద్దులను చూపి, వాటికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సర్వే పేరుతో రైతుల మధ్య అనవసరమైన తగాదాలు సృష్టించకూడదన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ కార్యాలయాల్లో రైతుల నుంచి లంచాలు డిమాండ్ చేయకుండా, ఎటువంటి వేధింపులు లేకుండా న్యాయమైన సేవలు అందించాలన్నారు.

రీ-సర్వే వల్ల రైతులకు మేలు జరగాలి కానీ, నష్టం వాటిల్లకూడదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆంజనేయ వీరాంజి విజయ భాస్కర్ రెడ్డి రామాంజనేయులు భాస్కర్ శ్రీనివాసులు కోదండ రంగన్న నాగరాజు సుధాకర్ పాల్గొన్నారు.

# నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఉచిత మంచినీటి పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, ఏప్రిల్ 6:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, కూలీలు మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం నిరంతరాయంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు...

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**నంద్యాల ఏప్రిల్ 4 :-ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 06-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1). 25-03-26 తేదీన నంద్యాల నుండి అనంతపురం వెళ్ళుటకు నంద్యాలలో బస్సులు ఎక్కడం జరిగింది. బస్సులో ఎక్కువ రద్దీ ఉండడంతో బంగారు నగలతో ఉన్న బ్యాగు డ్రైవర్ వెనక సీట్ లో కూర్చున్న ఇద్దరు మహిళలు ఇవ్వడం జరిగింది. కొన్ని నిమిషాల్లో మేము వెంటనే వాటిని తీసుకున్నాము. కానీ మేము ధర్మవరం వెళ్లి చూడగా బ్యాగ్ లోని పర్సులో బంగారం నగలు కనపడటం లేదు కావున పోయిన మా బంగారు నగలని కనిపెట్టి మాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన సాయి చైతన్య జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 2).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన బెంగళూరు జాబ్ కన్సల్టెన్సీ కి చెందిన బుక్కి సేవల నాయక్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ జ్ఞానాపురం కు చెందిన లావణ్య జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3).నేను 2024లో కొండారెడ్డి అను వ్యక్తి దగ్గర నుండి 25 లక్షలకు వరుకోత మిషన్ కొన్నాను దానికి సంబంధించిన స్పేర్ సామాన్లు ఇంతవరకు ఇవ్వలేదు. ఎక్కువగా రిపేర్లు వస్తుందని చెప్పినా స్పందించడం లేదని నాకు న్యాయం చేయండని నెహ్రూ నగర్ కు చెందిన వంశీ కుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు.

# నిర్ణీత గడువులోగా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ ద్వారా 263 దరఖాస్తుల స్వీకరణ**

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 141 దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్, 06 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాముఖ్యతనిస్తోందని అందుకు అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధతో అర్జీలను పరిష్కరించాలన్నారు. రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటికి తొలి ప్రాధాన్యంతో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా 263 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 141 అర్జీల స్వీకరణ**

భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తంగా 141 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 4, అడంగల్ సవరణలకు సంబంధించినవి 11, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 17, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 12, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 28, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 63, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 6గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు.

**పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు**

1) డోన్ మండలానికి చెందిన రామకృష్ణ రెడ్డి తనకున్న ఎకరా 40 సెంట్ల భూమి ఎన్హెచ్ 340 బి నిర్మాణంలో పోవడం జరిగిందని అందుకు తగిన నష్టపరిహారాన్ని ఇంతవరకు తనకు అందలేదని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించగా సంబంధిత విషయంలో జాప్యం తగదని ఈ వారంలో హియరింగ్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు.

2) పాములపాడు గ్రామానికి చెందిన నీలి ఆంజనేయులుకి గతంలో డి పట్టా ఇవ్వడం జరిగిందని, ఆయనకు ఇద్దరూ భార్యలు మొదటి భార్యకు ఒక కుమారుడు, రెండవ భార్యకు ఇద్దరు కుమారులు వీరికి సమానంగా భాగా పంపిణీ చేయాలని కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ మొదటి భార్య కుమారుడు నీలి వెంకటరమణ ఆస్తి మొత్తం తనదని నకిలీ డి పట్టాను సృష్టించుకొని ఇబ్బంది కలుగజేస్తున్నారని రెండవ భార్య కుమారుడు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించగా సదరు అంశంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పాములపాడు తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.3) ఆత్మకూరు మండలానికి చెందిన వీరంరెడ్డి రామచంద్రారెడ్డి తనకున్న యావదాస్తిని తన కుమారుల పేరు మీద వ్రాయడం జరిగిందని వారు ఇప్పుడు తన బాగోగులు చూడడం లేదని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించగా సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓకు కలెక్టర్ సూచించారు.

# రైతుకు ఇచ్చే సబ్సిడీలు, మహిళా రుణాలపై ఆరా

**మార్కెట్ యార్డ్ షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి**

**టెక్కె ప్రాంతంలో మంత్రి ఫరూక్ ఆకస్మిక తనిఖీ**

**నంద్యాల ఏప్రిల్ 6 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతంలో ఉన్న వివిధ సహకార సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా మహిళా సహకార్, శిల్పా రైతు సమాఖ్య మరియు నంది రైతు సమాఖ్యలను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ స్వయంగా తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్ షాపులన్నింటినీ కలియతిరుగుతూ, రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, మహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు మరియు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ షాపుల లీజు గడువు ముగిసినందున, వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డ్‌కు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. "ప్రస్తుతం ఒక్కో షాపుకు కేవలం రూ. 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు, ఇది వాస్తవ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ. ఇదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న షాపుల అద్దె రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు ఉందని . ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని, లీజుదారులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారుఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని . టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని . ప్రస్తుతం ఇక్కడ ఒక్కో షాపుకు కేవలం ?2,700 మాత్రమే అద్దె చెల్లిస్తుండటం గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రైవేటు షాపుల బాడుగలు ?15,000 నుండి ?20,000 వరకు పలుకుతున్నాయిని . ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడం వల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలిపారు . కాబట్టి, లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డ్ అధికారులకు హ్యాండోవర్ చేయాలని. అదేవిధంగా, రైతులకు ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు అందే రుణాలు మరియు ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. అని ఆయన స్పష్టం చేశారు. నేను

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల పాలిట వరప్రదాయిని ప్రభుత్వ మెడికల్ కళాశాల

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 06 :**



ప్రజల పాలిట వరప్రదాయిని ప్రభుత్వ మెడికల్ కళాశాల అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ పనుల పురోగతిపై ఆసుపత్రి ఆవరణలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రసంగిస్తూ, ఇది రాష్ట్రంలోని అతిపెద్ద మెడికల్ కాలేజీ అని , ప్రభుత్వాసుపత్రిగా సుమారు 13 లక్షల చదరపు అడుగుల వైశాల్యంలో నిర్మాణం అవుతున్న ఈ పల్నాడు మెడికల్ కాలేజీ, ఆసుపత్రి, వెనుకబడ్డ ప్రాంతాలైన పల్నాడు, ప్రకాశం వాసులకు వరప్రసాదంగా మారుతుంది అనటంలో సందేహం లేదు. మొదటి విడత కౌన్సిలింగ్లో 100 మెడికల్ సీట్లు భర్తీ చేసేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పూర్తిస్థాయి అభయం ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కళాశాల, ఆసుపత్రి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్మాణం జరుపుకుంటుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి పార్లమెంట్ లో చట్టబద్ధత పొందడం వల్ల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ మాత్రం అడ్డంకులు సృష్టించటానికి విశ్వ ప్రయత్నం చేసింది. దేశంలోని అన్ని పార్టీలు సహకరిస్తే, రాష్ట్రంలో ప్రతిపక్షం మాత్రం పెడదారి పట్టిందన్నారు. రాష్ట్ర గృహ వినియోగదారులకు సోలార్ విద్యుత్తును సబ్సిడీపై అందిస్తున్నామని, ఆ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగిస్తూ, నా కల ఈరోజుకు నెరవేరుతున్నందుకు ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. వెనుకబడిన పలనాడు ప్రజల రుణం తీర్చుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి శిరసు వంచి నమస్కరిస్తున్నా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాలలో మంజూరయ్యే పథకాన్ని సాధించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి, రాష్ట్రంలో ఆ పథకం అమలు కోసం కృషి చేశామన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు హడావుడిగా, సగం పనులు కూడా పూర్తిగా కాకుండా శిలాఫలకం వేసిన ఘనత ఇప్పటి ప్రతిపక్ష పార్టీ ఇదే అన్నారు. అదేవిధంగా భారత పార్లమెంటులోనే అన్ని పార్టీలు ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లుకు అనుకూలంగా ఓటు చేయటం ఒక చారిత్రాత్మక ఘట్టం అయితే, మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎంపీలు ఉన్న ప్రతిపక్ష పార్టీ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంటు నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోవడం చారిత్రాత్మక తప్పిదం అన్నారు. గడిచిన రెండు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ, ఆస్పత్రి కి కావలసిన వసతులు, నిధులు,

# తుగ్గలి మండల సర్పంచులను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగిసి వైఎస్ఆర్సిపి పార్టీ కోసం కృషి చేసిన తుగ్గలి మండల సర్పంచులను పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి ఘనంగా సన్మానించారు. సోమవారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు తుగ్గలి మండల సర్పంచ్‌లకు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి శాలువాను కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని తెలియజేశారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండి పని చేశారని కొనియాడారు.ఇంకా భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలని,పార్టీ అభివృద్ధికి మరింతగా తోడ్పడాలని ఆకాంక్షించారు.ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతగా సర్పంచులు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, ఎంపీపీ గౌరవ సలహాదారులు శభాష్ పురం హనుమంతు, జడ్పీటిసి పులికొండ నాయక్,మాజీ జెడ్పీటిసి జగన్నాథ్ రెడ్డి,వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్ప,మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రా రెడ్డి, మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి,నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,రాష్ట్ర కమిటీ నాయకులు,జిల్లా కమిటీ నాయకులు,తుగ్గలి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పాత వ్యక్తుల కలయికనే బిజెపి పార్టీ... స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి







**మన ఊరు--మన జెండా కార్యక్రమంలో భాగంగా తుగ్గలిలో బిజెపి జెండా ఆవిష్కరణ.**

**ఘనంగా స్వాగతం పలికిన నియోజకవర్గ బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

కొత్త పాత వ్యక్తుల కలయికనే బిజెపి పార్టీ అని, కొత్త వ్యక్తులను పార్టీ ఎప్పుడు ప్రోత్సహిస్తుందని స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి తెలియజేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి కు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం మన ఊరు మన జెండా కార్యక్రమం కోకన్వీనర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బిజెపి నాయకులు,కార్యకర్తలు సమక్షంలో చిరంజీవి రెడ్డి బిజెపి జెండాను ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ సెల్స్ కన్వీనర్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి జెండాను ఎగురవేసి,బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన తెలియజేశారు.ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో ప్రపంచవ్యాప్తంగా 14 కోట్ల సభ్యత్వం గల ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని ఆయన తెలియజేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన నాయకత్వం లేక దేశం చాలా వెనుకబడిందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కాములకు తప్ప స్కీములకు ఎటువంటి చోటు లేదని ఆయన తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని పరిపాలన వలన అత్యంత సంపన్న దేశం గా ఉన్న భారతదేశం 11వ స్థానానికి పడిపోయిందని ఆయన తెలియజేశారు.అనంతరం మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశం మూడవ స్థానానికి చేరుకుందని,శత్రువులకు సైతం సహాయం చేసిన ఘనత మోడీకి చెందుతుందని ఆయన తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ వలన ప్రతి రాష్ట్రానికి తాగునీరు,రోడ్ల వసతులు,విద్యుత్ సరఫరా వంటి సేవలు అందుతున్నాయన్నారు.పిఎం కిసాన్ పథకం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతుకు ఏటా 6000 రూపాయల నగదును కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలియజేశారు.కోవిడ్ సమయంలో ప్రపంచం మొత్తం తలకిందులైన పరిస్థితులలో కూడా దేశంలోని ప్రజలందరికీ కోవిడ్ వ్యాక్సిన్ ను సరఫరా చేసి భారతదేశ సత్తాను ప్రపంచానికి ప్రధాని మోదీ తెలియజేశారన్నారు.ప్రధాన మోడీ నాయకత్వంలో దేశంలోని అన్ని వ్యవస్థలు వేగంగా పుంజుకున్నాయని ఆయన తెలియజేశారు.ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి

పార్టీ మరింత దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్

రంగన్న, తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,పత్తికొండ మండలం అధ్యక్షుడు నరేష్,మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు,రాంపల్లి రంగయ్య, రాంపల్లి సురేంద్ర,లక్ష్మణ్ నాయుడు తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా 7వ జిల్లా మహాసభలు.2026 ఏప్రిల్ 21,22,న బద్వేల్ పట్టణంలో జయప్రదం చేద్దాం.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




ఒంటిమిట్ట మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి న
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి నరసయ్యఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నరసయ్య మాట్లాడుతూ 1934 నెల్లూరు జిల్లా ఆలగానిపాడు గ్రామంలో అమరజీ స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు వ్యవసాయ కార్మిక సంఘాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఏర్పడిన సంఘం నేడు అన్ని జిల్లాలు రాష్ట్రాలకు శాఖో ప శా ఖలుగా విస్తరించి దేశంలో కోటికి పైగా సభ్యత్వం రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వం జిల్లాలో 50వేల సభ్యత్వం కలిగిన అతిపెద్ద సంఘముగా ఎదిగింది గ్రామీణ పేదల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుంది అన్నారు దేశంలో గ్రామీణ పేదలకు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం పార్లమెంటు సభ్యులు వామపక్ష పార్టీల అండతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించడం జరిగింది. వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని జిల్లాలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని నిత్యం కరువుకాటకాలతో వలసలు పోతున్న పేదలకు ఉపాధి పనులు కల్పించాలని సాగునీటి తాగునీటి కోసం ప్రాజెక్టులు నిర్మించాలని ప్రజలను కూడగట్టి నిరంతరం పోరాటాలు చేస్తున్నది అన్నారు. ఒంటిమిట్ట రెవెన్యూ పొలం 25 సర్వేనెంబర్ భూమిలో గత 12 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా, ఒంటిమిట్ట,ముకుందా ఆశ్రమం,కొత్త మాదారం మల్లేశ్వరపురం గ్రామాలకు చెందిన భూములను పేదలకు భూ పట్టాదార్ పాస్ పుస్తకాలు పట్టాలు అసైన్మెంట్ కమిటీ జరిపి ఇవ్వాలన్నారు. గత రెవెన్యూ సదస్సులో భూముల కోసం దరఖాస్తు పెట్టుకున్న పేదలు సాగులో ఉన్న వారిని భూ అర్హులుగా అధికార రెవెన్యూ అంతరంగం గుర్తించాలన్నారు. రాష్ట్ర విభజన జరిగి 12 సంవత్సరాలు అయినా గ్రామీణ పేదలకు గత ప్రస్తుత ప్రభుత్వాలు అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయడం గానీ భూ పంపిణీ అమలు చేయలేకపోతున్నారన్నారు వీటి అమలు కోసం జిల్లా మహాసభలో లో గుర్తించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి దీర్ఘకాలిక ఉద్యమాలు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామసుబ్బయ్య, సిద్దయ్య, రామకృష్ణారెడ్డి, శివయ్యలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు, లక్ష్మి కిరణ్ రెవెన్యూ, ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 233 దరఖాస్తులు రాగా అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 82 వచ్చాయి.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని: జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదర్శించారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. వాటిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా శాఖల జిల్లా అధికారులకు వాటి పరిష్కారం కోసం అందజేసి వారం రోజులలోగా సమస్యలుగా పరిష్కరించి నివేదికలను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు. 216 దరఖాస్తులను వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ఆయా శాఖలకు నిర్వహించిన వారాలలో చేయవలసిన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. 5 నెలల క్రితం చనిపోయిన కోహెడ మండలం చెంచల్ చెరువు పల్లి ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ జె. శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శ్రీనిధి ద్వారా1 లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును జిల్లా కలెక్టర్ అందించారు.

## సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సివస్తోంది.ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా–గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది.

## మీకు రక్షణగా ఉంటుందని ధైర్యం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం గోడిగనూరు గ్రామ టీడీపీ జ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నరసింహుడు గుండె పోటుతో ఆదివారం అర్ధరాత్రి సమయంలో అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నంద్యాల పార్లమెంటు బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి భూమా కుటుంబం అన్ని వేళలా మీకు రక్షణగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎచీఖజ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు. టైలర్ భాష, కశినేని ఓబులేసు, సురేంద్ర, మోహన. హరి తదితరులు సంతాపం తెలిపారు.

## జిరాంజి పథకాన్ని తక్షణమే రద్దు చేయాలి

**మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీరాములు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిరాంజి పథకాన్ని తక్షణమే రద్దు చేసి,పాత పద్ధతిన చట్టాన్ని కొనసాగించాలని తుగ్గలి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీరాములు తెలియజేశారు.సోమవారం రోజున మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామంలో ఉపాధి పనుల ప్రదేశాల వద్దకు వెళ్లి బహిరంగ సమావేశం నిర్వహించారు.జిరాంజీ పథకం ప్రవేశపెట్టిన తర్వాత పనులు సరిగ్గా జరుగక ప్రజలు వలసలు వెళ్తున్నారని ఆయన తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా పనులు కూడా సరిగ్గా జరగడం లేదని ప్రభుత్వమే చెబుతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.తక్షణమే ఫేస్ యాప్ ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కావున కేంద్ర ప్రభుత్వం తక్షణమే జిరాంజి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యం నాయక మరుగుదొడ్ల నిర్మించాలి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పరిధిలో పర్యాటక శాఖ వారు నిర్మించిన ధ్యాన మందిర సముదాయంలో కూల్చివేసిన మరుగుదొడ్లకు ప్రత్యామ్నాయంగా మరుగుదొడ్లు నిర్మించి ధ్యాన మందిర భవనంతో పాటు పరిసర ప్రాంతాలు పర్యటకులకు భక్తులకు వినియోగంలోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబులారెడ్డి భారతీయ జనతా పార్టీ వారధి కార్యక్రమం ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ ద్వారా జిల్లా కలెక్టర్ వారికి విన్నవించడం జరిగినది

## అధ్యాపకునికి పి.హెచ్.డి. ప్రదానం



మైలవరం, :–స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులు ఎమ్.బి.చక్రవర్తి కు అన్నామలై విశ్వవిద్యాలయంలో "ఇన్వెస్టిగేషన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ కంట్రోల్ స్ట్రాటజిక్స్ ఫర్ ఎమ్ .ఈ .ఎమ్ .ఎస్ బేస్డ్ పీజో ఎలక్ట్రిక్ ఎనర్జీ హార్వెస్టింగ్ సిస్టమ్స్ " అనే అంశంపై చేసిన పరిశోధనకు పి.హెచ్.డి ని ప్రధానం చేసినట్లు ప్రిన్సిపాల్ కె అప్పారావు తెలిపారు.ఈ పరిశోధన అసోసియేట్ ప్రొఫెసర్ బి.సంతాన కృష్ణన్ అన్నామలై యూనివర్సిటీ మరియు డా.టి.సత్యనారాయణ ప్రొఫెసర్, ఫ్రెష్మెన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ వారి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ పరిశోధన పీజో ఎలక్ట్రిక్, ఫోటోవోల్టాయిక్ మరియు థర్మో ఎలక్ట్రిక్ హార్వెస్టర్ల నుండి సమర్ధవంతమైనవిద్యుత్ ఏకీకరణ చేయడానికి ఉపయోగపడుతుంది.
ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డా కె.అప్పారావు ,వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి , ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి శోభారాణి,డా.పి.వి చంద్ర శేఖర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు డా.ఎమ్ .బి.చక్రవర్తి కు అభినందనలు తెలిపారు.

## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై బూతులతో రెచ్చిపోయారు.
తాను ఎంతగా హెచ్చరించినా హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు.
మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్‌లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హార్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హార్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్–15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటిపూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ–130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పనిచేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు.

# అభిశంసనతో సాధించేదేమిటి ?



సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు

ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో

పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు

# హర్మ్యాజ్ విముక్తికి అమెరికా యత్నాలు

**ఇరాన్ బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం**

**యూరోపియన్ దేశాలు సైతం మద్దతు**



వాషింగ్టన్/లండన్: హర్మ్యాజ్‌పై పట్టుకు అమెరికా యత్నాలు ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను, డ్రోన్లు, బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. హర్మ్యాజ్ విముక్తికి యూరోపియన్ దేశాలు సైతం మద్దతుగా ముందుకు సాగనున్నాయి. ప్రపంచ చమురు జీవనాడి హర్మ్యాజ్ జలసంధిని తెరిచేందుకు కీలక పోరును అమెరికా మొదలుపెట్టింది. ఇందుకోసం తీర ప్రాంతంలో ఇరాన్ మోహరించిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లు, బోట్లు వంటి లక్ష్యాలను ఛేదించేందుకు తక్కువ ఎత్తులో ఎగిరే అపాచీ అటాక్ హెలికాప్టర్లు , తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలను రంగంలోకి దింపినట్లు అమెరికా సైనికాధికారులను ఉటంకిస్తూ కథనంలో వెల్లడించింది. అమెరికా ఛైర్మన్ ఆఫ్ ది జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ఈ జలసంధిలో ఇరాన్ సీమైన్స్, బోట్స్, మిసైల్స్ నుంచి ఎదురయ్యే ప్రమాదాల్ని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దిగ్బంధిస్తూ ఇరాన్ పరిచిన ఉచ్చులను పూర్తిగా తొలగించడానికి వారానికి పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ జలసంధి మూసివేతతో చమురు ధరలు 119 డాలర్లను తాకిన విషయం తెలిసిందే. భారీ ఆయుధాలతో ఎ-10 యుద్ధ విమానాలకు తోడు అపాచీ అటాక్ హెలికాప్టర్లను కూడా పంపించింది. ఇవి హర్మ్యాజ్ జలసంధిపై అతితక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రులక్ష్యాలను మట్టుబెడుతున్నాయి. ఎ-10 యుద్ధ విమానాలు దక్షిణ తీర ప్రాంతాల్లోని ఇరాన్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్టలను లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో తమ మిత్ర దేశాలు కొన్ని అటాక్ డ్రోన్లను ఎదుర్కోవడానికి అపాచీ హెలికాప్టర్లను రంగంలోకి దించినట్లు జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. అయితే.. ఆ దేశాల పేర్లు చెప్పేందుకు నిరాకరించారు. వాస్తవానికి కొన్నాళ్ల నుంచే ఎ-10, అపాచీ హెలికాప్టర్లు ఈ పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటికి అండగా ఇప్పటికే ఆ ప్రాంతంలో్గ ÷టైర్ జెట్లు కూడా పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు 120 నౌకలను పేల్చేసినట్లు రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అమెరికా ఎ-10 విమానాలను పదాతి దళాలకు క్లోజ్‌ఎయిర్ సపోర్ట్ మిషన్ల కోసం నిర్మించారు. తాజాగా ఇప్పుడు వాటిని నౌకలను ధ్వంసం చేయడానికి వినియోగిస్తున్నారు. దీని ముక్కుపై 30 ఎంఎం గన్ ఉండగా.. రెక్కలపై బాంబులు అమర్చి ఉంటాయి. అమెరికా ఎ-10 విమానాలు జోర్డాన్ కేంద్రంగా ఉన్నాయి. వీటిని గతంలో ఐసిస్‌పై ఆపరేషన్లకు వాడారు. ఇప్పటికే దాదాపు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇరాన్ యుద్ధంలో పాల్గొనేందుకు బయల్దేరారు. వీరు ఇరాన్ దక్షిణతీరంలోని ద్వీపాలను స్వాధీనం చేసుకొని హర్మ్యాజ్ జలసంధిపై పట్టు సాధించాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే హోర్ముజ్ జలసంధి రక్షణ ప్రయత్నాల్లో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాగే ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గల్ఫ్‌లో నిరాయుధ వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులను, చమురు మరియు గ్యాస్ సహా పౌర మౌలిక సదుపాయాలపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన పేర్కొంది. హోర్ముజ్ జలసంధిని మూసివేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తీవ్రమవుతున్న ఘర్షణ

పట్ల మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇరాన్ తన బెదిరింపులను,

డ్రోన్ మరియు క్షిపణి దాడులను, వాణిజ్య నౌకాయానానికి జలసంధిని అడ్డుకునే ఇతర ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు కట్టుబడి ఉండాలని పిలుపునిస్తున్నామని పేర్కొంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి తగిన ప్రయత్నాలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సన్నాహక ప్రణాళికలో నిమగ్నమైన దేశాల నిబద్ధతను మేము స్వాగతిస్తున్నామని ప్రకటన పేర్కొంది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సమన్వయంతో విడుదల చేయడానికి అధికారం కల్పించిన అంతర్జాతీయ

ఇంధన సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. ఉత్పత్తిని పెంచడానికి కొన్ని ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేయడంతో సహా, ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఇతర చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

న్యూఢిల్లీ: ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు

> **ఎరువుల సరఫరాను**
> **నిలిపివేయనున్న చైనా**
> **భారత్ తదితర దేశాలకు**
> **రవాణ ఆపే చర్యలు**
> **పలుదేశాల వ్యవసాయరంగంపై**
> **తీవ్ర ప్రభావం**

ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్‌ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.



# పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా

## నటి మాళవికా మోహనన్



ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని అని మాళవిక రాసుకొచ్చారు.




# వేసవిలో నవ్వుల వినోదం నీహారిక రాకాస చిత్రం

కమిటీ కుర్రోళ్లు'తో నిర్మాతగా తన అభిరుచిని చాటారు నిహారిక కొణిదెల. ఇప్పుడు సంగీత్ శోభన్ కథానాయకుడిగా బలమైన ప్రచారంతో 'రాకాస' సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వీరబాబు అలియాస్ వీరు (సంగీత్ శోభన్) తాను ప్రేమించిన అమ్మాయి కోసం అమెరికా నుంచి ఎంతో హుషారుగా ఊరికి తిరిగొస్తాడు. అయితే అప్పటివరకూ తనని ఫోన్ కాల్స్‌లో కవ్విస్తూ, ముద్దు ముద్దుగా మాట్లాడిన ఆ అమ్మాయి మరొకరితో పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైందని తెలుసుకుంటాడు. ఎలాగైనా ఆ పెళ్లిని ఆపాలని తన స్నేహితుడు బాలు (గెటప్ శ్రీను)తో కలిసి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాడు. అందులో భాగంగా తనతోపాటు చిన్నప్పుడు కలిసి చదువుకున్న సుబ్బలక్ష్మి (నయన్ సారిక)నీ కలుస్తారు. చివరికి వీరు, సుబ్బలక్ష్మి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఊరి సమీపంలోని రాక్షస కోట నరబలి కోరడం అక్కడ ఆనవాయితీ. మూడు సంకేతాల తర్వాత ఊరంతా కలిసి ఒకరి పేరుని ఖరారు చేస్తుంటారు. ఆ వ్యక్తిని కోటలోకి పంపుతారు. అలా చేస్తేనే ఊరికి మంచి జరుగుతుందని, లేదంటే బ్రహ్మ రాక్షసుడి కారణంగా ఊరంతా నాశనమవుతుందనేది స్థానికుల నమ్మకం. అయితే ఊహించని రీతిలో వీరు కోటలోకి వెళ్లాల్సి వస్తుంది. మరి కోటలోకి వెళ్లిన వీరు తిరిగొచ్చాడా? అతన్ని కాపాడేందుకు సుబ్బలక్ష్మి, బాలు ఏం చేశారు? ఇంతకీ ఆ కోటలో ఉన్న రాక్షసుడి చరిత్ర ఏమిటనే విషయాల్ని తెరపై ప్రదర్శించారు. ఒక కోట...అందులో భీకరమైన బ్రహ్మ రాక్షసి అనగానే ఎవరికైనా హారర్ నేపథ్యమే గుర్తొస్తుంది. ప్రచార చిత్రాలు కూడా అదే అభిప్రాయాన్నే కలిగిస్తాయి. కానీ, ఈ సినిమా భయపెట్టడం కంటే కూడా, ఫాంటసీ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ కథలో లీనం చేయడంపైనే ఎక్కువగా దృష్టి పెట్టింది. హారర్ కామెడీతో కాకుండా, ఓ ఫాంటసీ కామెడీ కథగా దీనిని తీర్చిదిద్దారు. థియేట్రికల్ అనుభూతిని పంచేలా సాగే కోట నేపథ్యంలోని సన్నివేశాలు, ద్వితీయార్ధంలో కామెడీ సినిమాకి బలం. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో చెప్పినట్టుగా సన్నివేశాలన్నీ చందమామ కథలా చిన్నారులకు నచ్చేలా ఉంటాయి. ఊరి కథ, మూడు హెచ్చరికలు అంటూ సినిమా ఆసక్తికరంగానే మొదలవుతుంది. ద్వితీయార్ధంలో హీరో కోటలోకి వెళ్లినప్పట్నుంచే సినిమా అసలు సిసలు ఆసక్తిని రేకెత్తిస్తుంది. కోటని చూపించిన విధానం, తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తిని రేకెత్తించిన తీరు, రాక్షసుడి చరిత్ర, ప్రధాన పాత్రలు భయపడుతూనే నవ్వించడం సినిమాకి కలిసొచ్చింది. ప్రేక్షకుల ఊహలకు అందని విధంగా పతాక సన్నివేశాలు మలిచారు. కొన్ని మలుపులు మెప్పిస్తాయి. ద్వితీయార్ధం స్థాయిలో ప్రథమార్ధం కూడా ప్రభావం చూపించి ఉంటే ఈ సినిమా ఫలితం వేరుగా ఉండేది. మొత్తంగా అక్కడక్కడా నవ్విస్తూ, భయపెడుతూ, సెలవుల్లో పిల్లలు ఆస్వాదించేందుకు తగ్గ సరికొత్త కాల్పనిక ప్రపంచాన్ని ఆవిష్కరించిన చిత్రమిది. వీరు పాత్రలో సంతోష్ శోభన్ ఒదిగిపోయాడు. గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, నయన్ సారికతో కలిసి ఆయన చేసిన అల్లరి అక్కడక్కడా నవ్వించింది. కామెడీలో బలం లేకపోయినా సరే, తన నటనతో ఆ సన్నివేశాలపై ప్రభావం చూపించే ప్రయత్నం చేశారు. వెన్నెల కిశోర్ పాత్ర పరిచయం తర్వాత సినిమాలో కామెడీ మోతాదు పెరిగింది. బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి పాత్రలు సినిమాలో ప్రధానంగా కనిపిస్తాయి. ఆశిష్ విద్యార్థి, రోహన్




# ఆది కొత్త సినిమా సైరాబాను

క్లాప్ కొట్టిన నటుడు కిరణ్ అబ్బవరం టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా మరియు ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.




# కొత్త మూవీని ప్రకటించిన సాయిదుర్గా తేజ్

వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు సాయి దుర్గా తేజ్. తాజాగా ఆయన ఒక కొత్త మూవీని ప్రకటించారు. 'క' సినిమాతో విజయాన్ని అందుకున్న సుజీత్, సందీప్ ల దర్శకత్వంలో సాయిదుర్గా తేజ్ హీరోగా ఈ చిత్రం రానుంది. 'ఎస్‌డీటీ 19' వర్కింగ్ టైటిల్‌తో దీన్ని అధికారికంగా ప్రకటించారు. 'యుగాలుగా బయటకు రాని రహస్యాలు, ఊహకు అందని శక్తులు.. అత్యంత శక్తిమంత ప్రయాణమిది' అని క్యాప్షన్‌తో దీనిపై పోస్ట్ పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ప్రస్తుతం సాయిదుర్గా తేజ్ 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు)తో బిజీగా ఉన్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి. దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. దీనిపై ఇటీవల ఈ హీరో మాట్లాడుతూ.. బ్రో' తర్వాత ఖరారైన నా రెండు సినిమాలు ఆగిపోయాయి. ఆ తర్వాత ఇందులో నటించే అవకాశం వచ్చింది. ఈ సినిమా కోసం నా సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా కష్టపడుతున్నా. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా నా కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని అన్నారు.



# ఒత్తిడిని తట్టుకునే చిట్కాలతో ముందుకు సాగుతా

పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయని నటి శ్రీలీల తన అనుభవాలను పంచుకున్నారు. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం అని శ్రీలీల తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.

# ఓటీటీలోకి ఎస్ సరస్వతి మూవీ

వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్. సరస్వతి'. గత నెల మార్చి 6న థియేటర్లలో విడుదలై ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అడుగుపెట్టింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రకాశ్ రాజ్, ప్రియమణి, జీవా, మురళీ శర్మ, రావు రమేశ్, రాధికా శరత్‌కుమార్ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. కథ విషయానికి వస్తే, లక్ష్మి అనే ఓ అనాథ మహిళ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన కూతురు 'ఎస్. సరస్వతి'ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంది. అయితే ఆగస్టు 15న తన కూతురిని స్కూల్లో దించి ఉద్యోగానికి వెళ్లిన లక్ష్మి.. ఆ తర్వాత తన కూతురు కనిపించడం లేదని, స్కూల్లోనే ఆమెపై అఘాయిత్యం జరిగిందని పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు విచారించగా అసలు అలాంటి పాపే ఆ స్కూల్లో లేదని తేలడంతో కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ ఆ పాప ఏమైంది, లక్ష్మి చెబుతున్నది నిజమా లేక ఇదంతా ఆమె భ్రమా అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సాగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు నేరుగా ప్రైమ్




Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.